జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 11-6-2025 పేజీలు : 6

జగిత్యాల, మే 10: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఏడాది నుంచి వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగానే గత ఏడాది నుంచి అమ్మ మాట-అంగన్‌వాడీ బాట పేరిట విద్యాసంవత్సరం ఆరంభంలోనే పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈనెల 10 నుంచి 17 వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాల నిర్వహణకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాట్లు చేసింది. మూడేళ్ల చిన్నారులు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరేలా ఐదేళ్లు దాటిన వారిని దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. జగిత్యాల, మెట్‌పల్లి, ధర్మపురి, మల్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని గ్రామాల్లో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1,065 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సు గల పిల్లలు 35,487 మంది ఉన్నారు. 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులు 14,306 మంది ఉన్నారు. వీరిలో 5 సంవత్సరాలు నిండిన చిన్నారులు సుమారు 6,030 మంది ఉన్నారు. మూడేళ్లు దాటిన పిల్లలు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకుని వారిని అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.



# అంగన్‌వాడీల బలోపేతంపై నజర్

-ఈనెల 17 వరకు 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' - జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ - చిన్నారులను అంగన్‌వాడీకేంద్రాల్లో చేర్పించడమే లక్ష్యం

## ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కల్గి ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

6



ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), జూన్ 10: ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కల్గి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.మంగళవారం ఎన్టిపిసి కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇన్సురెన్స్ మేళా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జూన్ -17 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి
- జూన్ -20న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును
- 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

6



# జమ్మికుంట ఆరోగ్య ఉపకేంద్రం ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రం1ను డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపకేంద్రం కేంద్రం లో పనిచేసే ఉద్యోగుల హాజరు పట్టిక, రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందుల వివరాలు పరిశీలించారు. ఎన్ సి డి క్లినిక్ లోని అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగుల వివరాలను వారికి అందుతున్న మందుల వివరాల నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ చందు,సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా , జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య మహిళా శిబిరం - డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి ప్రారంనింవహరు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణగారు ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్ర వారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు.. ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా , జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల టౌన్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి, మంత్రి హోదాలో మొదటిసారి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటి గంగారాం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల , ఎండపల్లి మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, బీసీ నాయకులు రాపర్తి వినోద్, గట్ల శ్రీనివాస్ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది),యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షికోత్సవ వేడుకలు



**జగిత్యాల్ టౌన్,జూన్ 10, (ప్రజాజ్యోతి)** జగిత్యాల జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా మంగళవారం బాబాకు అభిషేకం అలంకరణ చండీ హవనం చేశారు. ఈ కార్యక్రమంలోసభాపతి, బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ బృందం, ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, సంజయ్ శర్మ కార్యక్రమక్రతువు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, సంజయ్ శర్మ, ఆలయ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్ నాగుల కిషన్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 10**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన రాజిరెడ్డి పెగడపల్లి గ్రామానికి చెందిన సంఘని రాజమ్మ గంగారం గ్రామానికి చెందిన కోడి రమేష్ తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం పరామర్శించి వారి కుటుంబాలకు సంతాపం విరబూచ్చారు ఈయన వెంట శ్రీరాంపూర్ మాజీ సర్పంచి మాదాసి సతీష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**కొనరావుపేట: జూన్.10(ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు అన్నారు మండలంలోని సుద్దాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు నీరటి లింబయ్య ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీరటి సంజీవ్ ఉప్పుల గంగయ్య సుంకరి రెడ్డి ఎర్రవెల్లి విజయ్ జనార్ధన్ ప్రత్యేక అధికారి ఆరిఫ్ పాషా పంచాయతీ కార్యదర్శి అభిలాష్ పాల్గొన్నారు

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సత్కారం



**కోనరావుపేట:జూన్.10 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కొనరావుపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్త,సుజాత దంపతుల కూతురు శివాని లయోలా కాలేజీలో పీజీ ఫుడ్ టెక్నాలజీలో గోల్డ్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పీజీ లో గోల్డ్ మెడల్ సాధించిన శివానిని ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ సభ్యులు, నాయకులు అభినందించి, జ్ఞాపికను అందజేసి శాలువాలతో సన్మానించారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి జీవిత ఖైదు

## బాధిత మైనర్ బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం

**జగిత్యాల, జూన్ 10,(ప్రజాజ్యోతి)**
రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు జైత భీమయ్య వయస్సు 66 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచార చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద 2019 జులై 25 రోజున రాయికల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన డిఎస్పి వెంకటరామణ ఇన్స్పెక్టర్ రాజేష్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి, పీఆర్ ల్. డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, ( ఫ్ఏస్ ) స్ పీల్. సెషన్స్ జడ్జి ఫర్ పోక్సో కేసెస్, మంగళవారం రోజున నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 17000 /- జరిమానా విధించారు.బాధిత మైనర్ బాలికల కు 3 లక్షల రూపాయలు పరిహారం ప్రకటిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ముగింపు సభ ఎల్కతుర్తి

### -డ్రగ్స్ నిర్మూలకై అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయాలి-హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి



**ఎల్కతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి):**
డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ఎల్కతుర్తి మండల ముగింపు సమావేశములో కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. జేఏసీ ఐకెపి మహిళా సంఘాలు ఏప్రిల్ 21వ తారీకు నుండి మంగళవారం వరకు ఆరు మండలాల కోసం ఎండాకాలాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలో ర్యాలీలు చేస్తూ మహిళలను , విద్యార్థులను ,యువకులను, రాజకీయ నాయకులను వివిధ ప్రజా సంఘాలను సమీకరించి డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించి 15 సంవత్సరాల వయసు మొదలుకొని 25 సంవత్సరాల వయసున్న విద్యార్థి యువకులు డ్రగ్స్ కు అలవాటై చదువుకు దూరంగా ఉండటం అనారోగ్యాలకు గురి కావడం వాటి తీవ్రత ఎక్కువ కావడం వల్ల అర్ధాంతరంగా చనిపోవడం మూలంగా ఎన్నో కలలు పెట్టుకున్న తల్లిదండ్రులు పిల్లలు లేని అనాధలుగా మిగిలిపోయి ఒంటరి వారు కావడం చాలా బాధాకరం ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలన కోసం ఉక్కు పాదాన్ని మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వడం మూలంగా పోలీస్ నార్కోటిక్ శాఖల వాళ్లు గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాను అణిచివేయడంలో పట్ల కృతులైనట్లు ఈ మధ్య దుబాయిలో జరిగిన 138 దేశాల సమ్మిట్ లో తెలంగాణ నార్కోటిక్ విభాగానికి మంచి గుర్తింపు రావడం తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పైన తీసుకున్న చర్యలకు నిదర్శనంగా భావించాలని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వమే బాధ్యత తీసుకోవడం కాకుండా సమాజంలో ఉన్నటువంటి వివిధ వర్గాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరం కలిసి ఈ డ్రగ్స్ మహమ్మారిని మన రాష్ట్రంలో లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జెఎసి కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ , బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పిసిసి సభ్యులు,,ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ , ఏపిఎం రవీందర్, వేముల జగదీష్, చుంచు ఐలయ్య,పెట్టెం కుమారస్వామి తాళ్లపల్లి జగన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ , తెలంగాణ అంబేత్కర్ సంఘం నాయకులు మేకల చేరాలు, సాతురి రాజమౌళి ,సాతురి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్ ,రవీందర్ ,హైమావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, సరోజన,మండల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కంబ్యాండ్ అనువల్ ట్రైనింగ్ క్యాంపుకు సెలెక్టైన ఎల్ బి కాలేజీ ఎన్.ఎస్.సి క్యాడెట్లు

**వరంగల్ సిటీ, జూన్10 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ములుగు రోడ్డులో గలలాల్ బహదూర్(ఎల్ బి)కళాశాల ఎన్ ఎన్ సి ఆర్మీ (10 తెలంగాణ బెటాలియన్) నుండి మామునూరు పోలీస్ ట్రైనింగ్ లో జరుగుతున్న కంబ్యాండ్ అనువల్ ట్రైనింగ్ క్యాంపుకు 8మంది క్యాడేట్స్ వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణ డిహెచ్ రావు తెలిపారు. ట్రైనింగ్ కు వెళ్లిన వారిలో శివాని ఆర్ ఏ, హాస్య బేగం, ఎస్ మనుష, శ్రీవాస్ స్వామి, వికాస్, వర్ధన్, సాయి చందర్, వెంకటేశ్వర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ పది రోజుల ఉమ్మడి ఖమ్మం, వరంగల్ స్థాయిలో జరిగే క్యాంపులో ఫైరింగ్ లో సెలెక్ట్ అయితే రాష్ట్రస్థాయికి వెళ్తారని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో గత వరంగల్, ఖమ్మం క్యాంపులో ప్రతిభా ఆధారంగా వీరు ఎంపిక అయ్యారని ఇప్పుడు సైనిక క్యాంపులో ప్రతిభ కనబరిస్తే జాతీయ స్థాయి వరకు కూడా అవకాశం ఉంటుందని, కఠోరమైన శిక్షణ పద్ధతుల ద్వారా టి ఎస్ సి కి సెలెక్ట్ చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 19 వరకు ఈ క్యాంపు కొనసాగుతుందని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, క్యాడేట్స్ పాల్గొన్నారు.



# చిన్నారి మహర్షిని నీ ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి

**రాయపర్తి, జూన్ 10, ప్రజాజ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేదుపాక రవి కూతురు మహర్షిణి నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమం లో చిన్నారికి ఆశీర్వదించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, జూన్ 10,(ప్రజాజ్యోతి)**
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ధర్మపురిలో కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కి పూల బోకెన్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### రోడ్డు పనులకు భూమి పూజ

## చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, జూన్ 10,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణ 40వ వార్డులో టీయూఫ్ఐడీసీ నిధులు 20 లక్షలతో బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.అంతకు ముందు హనుమాన్ ఆలయంలో హనుమంతుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ శివ కేసరి బాబు,ఒరుగంటి నగేష్,కొత్త ప్రతాప్,డి.ఈ నాగేశ్వర్,ఏఈ శరన్,మున్సిపల్ సిబ్బంది పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన

## సరస్వతి ఆలయ కమిటీ సభ్యులు

**జగిత్యాల టౌన్, జూన్ 10,(ప్రజాజ్యోతి)**



మల్యాల మండలం నూకపల్లి శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసం లో కలిసి సరస్వతి ఆలయం ఏకాదశ 11వ వార్షికోత్సవ కార్యక్రమానికి 12వ తేదీ గురువారం నాడు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు బందారి వేణుగోపాల రావు, బందారి దివాకర్ రావు, ఎలిమిళ్ళ సత్తయ్య, గంప రాములు, చకినం ప్రసాద్, బోనగిరి సురేష్ ,కృష్ణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రహదారిపై ఇసుక లారీ డ్రైవర్లు ధర్నా

**వీణవంక జూన్ 10:(ప్రజాజ్యోతి):**



వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామం వద్ద కరీంనగర్ జమ్మికుంట రహదారిపై కోర్కల్ ఇసుక రిచ్ యాజమాన్యం నిర్లక్ష్యం తో ఇసుక లారీల లోడు కావడం లేదని రహదారిపై లారీ డ్రైవర్లు ధర్నాకు దిగారు.ఇసుకరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యంతో రోజులు గడుస్తున్న లోడ్ కావడం లేదని వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చ చెప్పడంతో ధర్నా విరమించారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయినందున, ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిందని, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జన్మదినం కావడంతో అన్ని వేడుకలు కలిపి శ్రీ విద్యారణ్య ఆవాస పాఠశాల లో మొక్కలు నాటినట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేకమైన మొక్కలు నాటాలని దేశం కాలుష్య రహిత దేశంగా నిలవాలని దానికి అనుగుణంగా కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునివ్వడంతో జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యు లు కోరే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రామారెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెపు రవి, పట్టణంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**జమ్మికుంట, జూన్ 11 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలో నేడు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఇంచార్జి ఏ ఈ కట్కోజ్వల సురేష్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కొండూరు కాంప్లెక్స్, లైబ్రరీ ,పాత మార్కెట్ ఏరియా యాక్సిస్ బ్యాంక్ ఏరియా మురళి టాకీస్ ఏరియాలో చెట్ల కొమ్మలు ఫాల్ట్ ఇన్సులేటర్లు ట్రాన్స్ఫార్మర్ ఏ బి స్విచ్ రిపేర్ లూస్ జంపర్లు సరి చేయడం పనులు ఉండడంవల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**ఇల్లందకుంట,జూన్10( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారి జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక అర్చన చేపించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కవ్వంపల్లి పార్టీ బలోపేతంలో కీలకంగా పని చేస్తూ, ప్రజా ప్రభుత్వంలో వినూత్నంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివ, గంగారపు మహేష్, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్, ఎండి లాల్ మహమ్మద్, ఎడ్ల కిషన్, గౌడిశాల పరమేశ్వర్, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, భోగం సాయిరాం, గురుకుంట్ల స్వామి, కంచర్ల రవి, గూడెపు ఓదెల, ఆరే రమేష్ రెడ్డి, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**కొనరావుపేటబీ జూన్.10(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని శివంగలపల్లి గ్రామానికి చెందిన దరియా అనారోగ్య కారణాలవల్ల చికిత్స తీసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు అలాగే సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవేల్లి శ్రీకాంత్ 24 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్





నాయకులు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇందులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీరటి సంజీవ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పుల గంగయ్య సుంకరి రెడ్డి ఎర్రవెల్లి విజయ్ జనార్ధన్ ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి ధ్రువీకరణ పత్రం అందజేత

**సుల్తానాబాద్ జూన్ 10 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కీ.శే. పెగడ లక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేపట్టడంతో మంగళవారం ప్రతిమ కళాశాల ప్రొఫెసర్, హెడ్ వైస్ ప్రిన్సిపాల్, సి కిషన్ రెడ్డి, అనాటమీ ఇన్చార్జి డాక్టర్ ఎన్ ప్రణయ్ కుమార్ ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులు అయినపెగడ చందు కు మృతుడి మరణ, ధ్రువీకరణ దేహ దాన అంగీకార పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ...మరణించిన అనంతరం మృతదేహాన్ని దహనం, ఖననం చేయడం ద్వారా మట్టిలో వృధాగా కలవకుండా సమాజ హితంతో పాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబ



సభ్యులను అభినందిస్తూ, దేహ దానాన్ని అందించడం గొప్ప ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, తమ్మనవేని సతీష్ కుమార్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య మాజీ సర్పంచ్ బాలరాజు

**కొనరావుపేట:జూన్.10(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో, మండలంలోని సుద్దాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత సాధించడంతోపాటు పిల్లలు అన్ని రంగాల్లో మంచి అభివృద్ధి సాధిస్తున్నందుకు



అందరిని పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మంజుల మాజీ సర్పంచ్ కచ్చ కాయల బాలరాజు, ఎస్ ఎం సి మాజీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్, ప్రజా ప్రతినిధులు సుంకరి రెడ్డి, కుంటెల్లి జమున, కచ్చ కాయల మహేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పదకొండు ఏళ్ల పాలన ఓ స్వర్ణ యుగం

**ఇల్లందకుంట,జూన్10( ప్రజాజ్యోతి ):** మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల స్వపరిపాలన ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక స్వర్ణయుగం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన ఓదెలు పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ గారి 11 ఏళ్ల స్వపరిపాలన,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఆర్టికల్ 370,కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం, కరోనా వంటి క్లిష్ట సందర్భాలలో సైతం మోదీ నాయకత్వం గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుందని అన్నారు. అనంతరం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ... ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంభన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారని అన్నారు. నాయకత్వం స్పష్టంగా



ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించింది అని బైరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆరెల్లి శ్రీనివాస్, గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి, కంధాల రాజేందర్, తాళ్ల పాపిరెడ్డి, మురహరి గోపాల్, మట్ట పవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి,జోడు సంపత్ బిజెపి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**-11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం -అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం**

**-బిజెపి కార్యకర్తలు అందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.**

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి**





**వీణవంక జూన్ 10:(ప్రజాజ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్స్ రద్దు,అయోధ్య రామ మందిర నిర్మాణం,ట్రిపుల్ తలాక్ బిల్లు, వంటి సాహసోపితమైన నిర్ణయాలను నరేంద్ర మోడీ గారు చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం గాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్,ప్రోగ్రాం కన్వీనర్లు,ముత్యాల రవీందర్ దాసరి భాస్కర్,నాయకులు పెద్ది మల్లారెడ్డి,మారుమూల కొమరయ్య,శ్రీనివాస్, లింగారెడ్డి,కొండల్ రెడ్డి,ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**– రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది ఇది దళిత జాతుల విజయం**

**- మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది వారికీ ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే బాధ్యత-తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్**




**ప్రజా జ్యోతి జూన్ 10:**
ఈరోజు హుజూరాబాద్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నాము అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర డిడిఏన్ ఉపాధ్యక్షుడు ప్రభాకర చార్యులు**



**చొప్పదండి ,జూన్ 10 (ప్రజా జ్యోతి):** అర్చకో హరి సాక్షాత్తు అన్న మాదిరి రాష్ట్రంలోని అర్చకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర డిడిఏన్ సంఘం ఉపాధ్యక్షుడు ప్రభాకరచార్యులుఅన్నారు. మంగళవారం అర్చక ఉద్యోగ సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి పిలుపుమేరకు డిడిఏన్ ఆలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రిభట్టిమల్లువిక్రమార్క దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గోత్రనామాలతొ ప్రత్యేక పూజలు నిర్వహించామనితెలిపారు. అర్చక ఉద్యోగులతో పాటు ధూపదీప నైవేద్య అర్చకులు కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంసంతోషకరమన్నారు. తుమ్మితే ఉడిపోయే ముక్కు మాదిరి ఉన్న డిడిఏన్ అర్చకుల సేవలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. డిడిఏన్ పథకం కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరరెడ్డి సమయంలోఏర్పాటైందన్నారు. డిడిఏన్ పథకంమారుమూలగ్రామీణప్రాంతాల్లోపూజలకునోచుకుంటున్నా యనిఏంతోమందిపెదఅర్చకులకుఉపాధికల్పిస్తుందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో అర్చకుల పక్షపాతి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అర్చకుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోసం 41రోజులపాటు డిడిఏన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలునిర్వహించనున్నట్లుఆయనతేలిపారు. డిడిఏన్అర్చకులకు ఆరోగ్య కార్డులు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డిడిఏన్ అర్చకుల నేలవారి పారితోషికం పెంచాలని కోరారు.

## పాల ఉత్పత్తి దారుల చైర్మన్ ఎన్నిక



**కోనరావుపేట: జూన్. 10(ప్రజాజ్యోతి):**
మండలంలోని ధర్మారం గ్రామంలో కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షునిగా ఆసరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డైరెక్టర్లుగా మల్లబోయిన శ్రీనివాస్ పొట్లపల్లి గౌతమ్ రావు పుట్ట బాలయ్య గంగుల బాలకిషన్ మూడుకే మల్లయ్య తాళ్లపల్లి పాపయ్య పరశురాములు పొట్లపల్లి శ్రీనివాసరావు పొట్లపల్లి కిషన్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాల ఉత్పత్తిదారుల మేనేజర్ రవీందర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**వీణవంక జూన్ 10:(ప్రజా జ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎమ్మెల్యేగా ఎన్నికై నిత్యం ప్రజల మధ్య ఉంటూ సీఎం రేవంత్ రెడ్డి,ఏఐసీసీ పెద్దలకు నచ్చిన నాయకులు గా ఉన్న కవ్వంపల్లి రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని కోరారు. ఎమ్మెల్యే గా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని కోరుకున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు,ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,నాయకులు ఈదునూరి పైడి కుమార్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,జున్నుతుల మల్లా రెడ్డి,అందె కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, గోటే రాజయ్య,ఉయ్యాల నాగరాజు,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,బండి మహేష్,కొలిపాక మల్లయ్య తదితరులు పాలుగోన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కొనరావుపేట: జూన్. 10(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొలనూరు గ్రామంలో నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఓరగంటి శంకర్ అధ్యక్షులు ఓరగంటి నరసయ్య ప్రధాన కార్యదర్శి సురేష్ ఉపాధ్యక్షులు అభిషేక్ కోశాధికారి రాజు లను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కల్గి ఉండాలి

**.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**





**ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), జూన్ 10:** ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కల్గి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.మంగళవారం ఎన్టిపిసి కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇన్సురెన్స్ మేళా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గోన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రమాదాలలో పారిశుధ్య కార్మికులు, రాక్ ఫిల్లర్లు, హెల్త్ వర్కర్ మరణిస్తే వారి కుటుంబానికి కొంత పరిహారం అందాల ప్రతి కార్మికుడికి తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో పనిచేస్తున్న వివిధ పారిశుధ్య కార్మికులు, హెల్త్ వర్కర్, రాక్ ఫిలర్ల కు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల పై అవగాహన కల్పించి వారి నుంచి బీమా సౌకర్యం కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకట స్వామి, రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్ , రామకృష్ణ, ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్ , మున్సిపల్ కార్యాలయ సూపరిండెంట్ పి. శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ మర్రి శంకర స్వామి, సాయి శానిటర్ ఇన్స్పెక్టర్లు ఎల్ కుమారస్వామి, డి కిరణ్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-జూన్ -17 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి

-జూన్ -20న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును

-3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్- 10:** 2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 20న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో కురుమ గోళ్ళలకు మంత్రి పదవి కేటాయించాలి

**-మంత్రివర్గ విస్తరణ లో తీవ్ర అన్యాయం -కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలి**

**జమ్మికుంట, జూన్10,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదని దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే నిదర్శనం అని జమ్మికుంట కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ కొమ్ము నరేష్ అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుదలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా మంత్రి పదవి కేటాయించకపోవడం



కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఉరవడిగా అని చెప్పవచ్చు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమ గొల్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో నిరసనలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్, తనుగుల రాకేష్, నీలం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం

- నిరుపేదలు ఎవరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
- గాగిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ
- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**చిగురుమామిడి జూన్ 10(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాజా మొయినుద్దీన్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పోశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలానికి 305 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,గాగిరెడ్డి పల్లి గ్రామానికి 15ఇండ్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్న అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని వీలైనంత త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని చెప్పారు.బిఆర్ఎస్ 10ఏండ్ల ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించలే తప్ప ఇలా అర్ధరహిత విమర్శలు చేయడం మానుకోవాలని తిరుపతి రెడ్డి తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నరాల శ్రీమతి, సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి,మంద వెంకటవ్వ,రావుల బ్రహ్మం,మంద వెంకటయ్యలు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గోల్లేనా సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్,కాల్వల రాజేశ్వర్ రెడ్డి,బొమ్మగాని వెంకటేశం గౌడ్, బొమ్మగాని పరశురాములు గౌడ్, గట్టు ప్రశాంత్, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్,దారవేణి మొండయ్య,రావుల సువర్ణ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 10:** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డిమాధవి



తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ పాఠశాలలో కట్టుదిట్టంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యర్ధ పదార్థాల నిర్వహణపై ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులు టాయిలెట్లు కారిడార్ మెట్లు ఆట స్థలాలు అసెంబ్లీ ప్రాంతాలు సిబ్బంది గదులు కార్యాలయ ప్రాంతాలు నీటి ట్యాంకులు అండ్ వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరుచుకోవాలో అనే అంశం మీద ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయునికి, 2 పారిశుధ్య సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు. జూన్ 11 నాడు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు , పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు తరచుగా కడుక్కోవడం, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి టి సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వయకర్త అజీమ్ దబీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.